సూర్య
నేటి దినపత్రిక
ఆదివారం 31 డిసెంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వైసిపి సమన్వయకర్త ఎంపికపై ఉత్కంఠ

**- ముక్త కరంతో ఒకటే మాట! - వారి పెత్తనం సహించం - కాదంటే అస్త్ర సన్యాసమే**

**గూడూరు, మేజర్‌న్యూస్ సమన్వయకర్త ఎంపికలో క్యాడర్ మనోభావాలను కాదని "ఊరంతా ఒకదారి ఉలిపి కట్టెది ఒకదారి" అన్నట్లు సాగితే రాజకీయ అస్త్ర సన్యాసమేనని వైసిపి నాయకులు నొక్కి వక్కాణిస్తున్నారు. రాష్ట్రంలో నియోజకవర్గాల సమన్వయకర్తల ఎంపిక సాగుతున్న తరుణంలో గూడూరు నియోజకవర్గంలో వాతావరణం గరంగరంగా మారింది. గూడూరు ఎంఎల్ఏ మార్పు ఎపుడో నిర్ణయమై పోయినా సమన్వయకర్త ఎంపికలో మాత్రం అధిష్టానం మీనమేషాలు లెక్కిస్తూ వచ్చిందన్న అభిప్రాయం ఉంది. అయితే ప్రస్తుత తరుణంలో ఎంపిక అనివార్యం కావడంతో జనవరి మొదటి వారంలోనే ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.**

నియోజకవర్గంలో ఆశావాహకులు పెద్ద జాబితానే ఉన్నా నాయకులు కార్యకర్తలు ఒకరి వైపే ఉన్నట్లు అధిష్టానం చేసిన సర్వేల్లో వ్యక్తం అయినట్లు ఆయా వర్గాల్లో వ్యక్తం అవుతుంది. ప్రధానంగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ఎంఎల్‌సిలు కళ్యాణ్‌చక్రవర్తి, మేరుగ మురళీధర్, బత్తిని విజయ్‌కుమార్, మాజి ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, ప్రస్తుతం పని చేస్తున్న మరో అధికారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు పలువురు చేసుకున్న అభ్యర్ధనలపైనా అధిష్టానం సర్వే చేయించినట్లు సమాచారం. అయితే నియోజకవర్గంలో పార్టీలో సమన్వయం చేయగలిగిన వారి వైపే అధిష్టానం చూస్తున్నట్లు తెల్సింది.



తిరుపతి జిల్లాలోని ఓ శాసనసభ్యులు ఒక అధికారిని ఎంపిక చేయించే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెల్సింది. ఆ ఎంఎల్ఏ స్వంత మనుషులచే నియోజకవర్గంలో సర్వే చేయించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఆ సర్వే మినహా మరి ఏ సర్వేలోనూ ఆ అధికారి ఆశించిన విధంగా నాయకుల నుంచి మద్దతు కూడ కట్టడంలో సత్ఫలితాలు రాలేదని తెల్సింది. మరోపక్క నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చేవారికి కాకుండా ఏ సమయంలోనైనా నాయకులకు, పార్టీకి అందుబాటులో ఉండే వారికే అవకాశం ఇవ్వాలని సూచించినట్లు తెల్సింది. తిరుపతి ఎంపి గురుమూర్తి పార్లమెంట్ కాకుంటే గూడూరు కన్నా మిగతా నియోజకవర్గాల వైపే దృష్టి ఉన్నట్లు తెల్సింది. బత్తిని విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యలతో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలపైనే ఎక్కువ ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే మేరుగ మురళీధర్‌కు నియోజకవర్గంలో అధిష్టానం చేయించిన సర్వేలతోపాటు నాయకులు ముక్త కంఠంతో మద్దుతగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు తెల్సింది. దీనికితోడు జిల్లా అధ్యక్షులు, ఒక రాజ్యసభ సభ్యుడు, ఒక ఎంఎల్‌సి, ఒక మంత్రి కూడ మురళీధర్ అయితేనే నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నట్లు సమాచారం. పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుంటే నియోజకవర్గంలో ఫలితాలపై ప్రభావం చూపుతుందని అభిప్రాయ పడుతున్నట్లు తెల్సింది. మరి కొందరు నాయకులైతే అస్త్ర సన్యాసం మినహా మరోదారి లేదని పేర్కొంటున్నారు. మేరుగ మురళీదర్ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా గూడూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నాయకులు, కార్యకర్తలకు తలలో నాలుకలా మెలుగుతూ ఇప్పటికీ సత్సంబంధాలు కలిగి ఉండడం విశేషం. అధిష్టాన నిర్ణయమే తన నిర్ణయమని మొదటి నుంచి పార్టీకి అత్యంత విధేయుడుగా వ్యవహరించడం కలసి వచ్చే అంశంగా పేర్కొంటున్నారు



మాజి ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్ జిల్లాలో పాదయాత్ర నిర్వహించినా ఆశించిన స్థాయిలో మద్దతు కూడ గట్టుకోవడంలో విఫలం అయినట్లు సమాచారం. జిల్లాలో పని చేసిన సమయంలో పొదుపు సంఘాలతో ఉన్న సంబంధాలే లక్ష్యంగా పాదయాత్ర సాగడం నాయకులను కూడ గట్ట లేక పోవడం కూడ సమస్యగా తెలుస్తోంది. దీనికితోడు ఇతర జిల్లాల నాయకుల పెత్తనాన్ని సహించేది లేదని నాయకులు పేర్కొంటున్నట్లు తెల్సింది. నియోజకవర్గంలో సమన్వయకర్త ఎంపికలో నాయకులు, కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా అధిష్టానం ఎంపిక ఉంటుందా తనదారి తనదే అన్నట్లు సాగుతుందా చూడాల్సి ఉంది.

## నా ఆలోచనంతా ప్రజా సంక్షేమం, సేవ చేయడమే : ఎంపీ ఆదాల

- నాలుగున్నర ఏళ్లలో జరగని అభివృద్ధి ఆరు నెలలో చేశాం
- అభివృద్ధిలో ఆదర్శవంతంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం - రూ.3.50 కోట్లతో 41డివిజన్ అభివృద్ధి
- 41వ డివిజన్లో సిసి రోడ్ల నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ఎంపీ
- రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం - డివిజన్ అభివృద్ధికి మరో రూ. 35లక్షలు మంజూరు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమని ఆకాంక్షించి ప్రజలకు సేవ చేసే ఆలోచన తప్ప మరొకటి తనకు లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ప్రాతినిధ్యం వహించిన ఏ ప్రాంతంలోనైనా ప్రజా సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల్లో భాగంగా 41వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ డిఎస్ఎన్ మినీ ఫంక్షన్ హాల్ సమీపంలోని కళా పరమేశ్వరి నగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి

మిగతా 2లో

## టీడీపీ మహాశక్తితో జగన్‌కు మొదలైన వణుకు

- టీడీపీ మినీ మేనిఫెస్టోతో మహిళలకు ఎంతో ప్రయోజనం
- మహిళలకు అగ్రస్థానం కల్పించింది చంద్రబాబే - మాజీ మంత్రి నారాయణ.



**నెల్లూరు మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక స్వావలంబన కు తెలుగుదేశంపార్టీ ప్రకటించిన మహాశక్తి పథకం ఎంతగానోదోహదపడుతుందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని నారాయణ క్యాంపు కార్యాలయంలో 48, 49, 50, 52, 53, 54 డివిజన్ల మహిళలతో మాజీ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం, ఓటర్ల వెరిఫికేషన్, క్షేత్రస్థాయిలో పర్యటన తదితర అంశాలపై ఆయన మహిళలకు దిశానిర్దేశం చేశారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వహయాంలో నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అగ్రస్థానం

మిగతా 2లో

# నా ఆలోచనంతా ప్రజా సంక్షేమం, సేవ చేయడమే : ఎంపీ ఆదాల

వారి వీధిలో సిసి రోడ్లు నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. 20 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డివిఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధిని కేవలం ఆరు నెలల్లో చేసి చూపించమని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. అభివృద్ధిలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను రాష్ట్రానికే ఆదర్శవంతముగా తీర్చిదిద్దమే లక్ష్యంగా పెట్టుకొని అవసరమైన అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు అడుగులు వేస్తున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 41వ డివిజన్లో ఇప్పటివరకు 4 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని ఎంపీ ఆదాల చెప్పారు. నేడు 20 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఈ డివిజన్ అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ ల విజ్ఞప్తి మేరకు మరో 35 లక్ష రూపాయలు నిధులను వెంటనే మంజూరు చేస్తున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు వేలూరు గోపి ప్రసాద్, ఆచారి, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు సాఫ్ట్వేర్ విజయ్, కోడూరు కమలాకర్, శివశేషాద్రి, రాజా తదితరులతోపాటు కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మొయిల్లా గౌరీ, తాళ్లూరు అవినాష్, నూనె మల్లిఖర్జునయాదవ్, సయ్యద్ మొబీనా, ఎంపీపీ బూడిద విజయకుమార్, సిహెచ్ హరిబాబు యాదవ్, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర మైనారిటీ విభాగం అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్, జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏసు నాయుడు, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, తాళ్లూరు సురేష్ బాబు, టీవీయస్ కమల్, వేలూరు శ్రీధర్ రెడ్డి, మొయిల్లా సురేష్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, బోయిల్లా ఆదిరెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, గేనేడి వెంకటేశ్వర్ల నాయుడు( జీవీఎన్), వై శ్రీనివాసులురెడ్డి, శేషు గౌడ్, వేమిరెడ్డి మల్లికార్జున్రెడ్డి, మస్తాన్ రెడ్డి, మదా బాబు, మధు, శ్రీధర్, మైపాడు అల్లాభక్షు, బెల్లంకొండ వెంకయ్య, అజీజ్, యస్ కే. సంధాని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భూహక్కులను కాలరాసే చట్టాన్ని రద్దుచేయాలి

### -ఆత్మకూరులో ర్యాలీ, ధర్నా

### -కదంతొక్కిన సంయుక్తకిసాన్‌మోర్చా



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజల, రైతుల భూయాజమాన్యహక్కులను రాల రాసేవిధంగా రపొందించి విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్‌భూహక్కుల చట్టం(27/23ను రద్దుచేయాలని ఆత్మకూరు సంయుక్తకిసాన్‌మోర్చా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ శనివారం ఆత్మకూరులో సంయుక్తకిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, న్యాయవాదసంఘ నాయకులు తదితరులు స్థానిక మున్సిపల్ బస్టాండునుండి కదంతొక్కి ప్రదర్శనగా స్థానిక ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీవో కె.మధులతకు ఒక వినతిపత్రం అందజేశారు. ఈమేరకు చట్టంవలన కలిగెడి అనర్ధానలను వివరించే కరపత్రాలను పట్టణంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు ప్రసంగిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన భూహక్కుచట్టం రైతులు, ప్రజలకు అత్యంత నష్టం కల్గించే ప్రమాదం ఉందని, అనేక అనర్ధాలు చోటుకోగలవని, రైతులు తమ భూములపై హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంటూ ప్రభుత్వంపై విమర్శిలు గుప్పించారు. ఈచట్టం గురించి ప్రభుత్వం చెబుతున్న కారణాలు సరికాదన్నారు. నీతిఅ–యోగ్‌వారు ఈ చట్టాన్ని అందించగా దేశంలో మరే రాష్ట్రం పట్టించుకొనకపోగా మన రాష్ట్రం చట్టాన్ని ఆమోదిస్తుందని వారు పేర్కొన్నారు. ఈచట్టం గురించి ప్రభుత్వం చెబుతున్న కారణాలు చూస్తుంటే స్థిరాస్తి హక్కులు శాశ్వతం కాదనడం ఆందోళనకల్గిస్తుందని, యాసమాన్యహక్కులపై వివాదాలు తలెత్తవా అని వారు ప్రశ్నించారు. ఈ చీకటి చట్టం అడ్డుపెట్టి సమస్యలు సృష్టించి భూములను ప్రభుత్వమే లాక్కొనేలా ఉందని, ప్రజలు ఈచట్టం గురించి అవగాహన పెంపొందించుకోవాలని, చైతన్యం పొంది సంఘటితమై ఉద్యమించాలని, తీవ్రంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. 2023 అక్టోబర్31నుండి అమలులోకి వచ్చిన జివో512ను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. దేశవిదేశీపెట్టుబడుల కోసం కోట్లాదిప్రజల స్థిరాస్థి హక్కులను ఈచట్టంద్వారా ఇనుపసాలెగూటిలో బంధించడం ప్రజల హక్కులకు ఉరివేయడమేనని వారు పేర్కొన్నారు. ప్రస్థుతం రాష్ట్రంలో 563 సివిల్‌కోర్టులద్వారా భూహక్కుల గురించి విచారిస్తుంటే ఏళ్ళతరబడి పరిష్కారం కావడం లేదని, మొసలికన్నీరుకారుస్తున్న ప్రభుత్వం లేనిపోని వివాదాలు సృష్టించి జిల్లాకొక ఎలాంటి న్యాయపరిజ్ఞానంలేని తాత్కాలిక ప్రభుత్వ అధికారులు ఈవివాదాలను పరిష్కరించగలరా అని వారు ప్రశ్నించారు. వివాదాలు పెండింగ్‌లో ఉంటే భూక్రయ,విక్రయాలకు ఆటంకం కలుగుతుందని వారు పేర్కొన్నారు. అనేకానేక విదాలుగా ప్రజలకు, రైతులకు అత్యంత ఇబ్బందికరంగా ఉండబోవు ఈ చట్టాన్ని అమలుచేయకుండా రద్దుచేయాలని వారంతా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంయుక్తకిసాన్‌మోర్చా ప్రతినిధులు, న్యాయవాదులు కె.వి.శేషారెడ్డి, ఎల్.వి.రమణయ్య, ఐ.మాల్యాద్రి, ఏ.మధుసూధనరావు, మల్లికార్జున, శిరాజుద్దీన్, సురేష్, అహ్మద్, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, ఆత్మకూరు మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు పట్టణ,మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, జిల్లా నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, మద్దినేని నారాయణ, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, రాచూరి రమణయ్య, పి.రమణయ్య, పాలేటి శేషారెడ్డి, ఖాదర్‌బాషా, నందా మోహన్, చల్లామోహన్, సాబ్జాన్, పల్లవోలు సురేష్‌బాబు, జిశ్రీనయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, నాయకులు లక్ష్మీపతి, నాగేంద్ర, స్థానిక ఉన్నతపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, పలువురు రైతులు, వివిద పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులసమ్మెపై మంత్రి వీడియోకాన్ఫరెన్స్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమ్మె, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గురించి శనివారం రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, మున్సిపల్ రాష్ట్ర కమీషనర్ కోటేశ్వరరావులు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని మున్సిపాలిటీలతోపాటు ఆత్మకూరు మున్సిపాలిటీలో పరిస్థితిని కమీషనర్ బి.నాగేశ్వరరావుతో సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి, కమీషనర్‌లు ఆదేవించారు. తాగునీరు, వీధిదీపాలు, పారిశుధ్యం అంశాలను గురించి



వారు సమీక్షించారు. అవసరమైతే తాత్కాలికంగా కొందరిని ఏర్పాటుచేసుకొని వారిచేత పనులు చేయించాలని వారు ఆదేవించారు. ఆత్మకూరులో ఒక యూనియన్ కార్మికులు సమ్మె చేయడం లేదని, ప్రస్థుతానికి ఎలాంటి ఇబ్బంది లేదని కమీషనర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో స్థానిక ఏయి జూపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## టీడీపీ మహాశక్తితో జగన్‌కు మొదలైన వణుకు

ఇచ్చారన్నారు. టీడీపీ తొలి మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి కింద అమలు చేయనున్న పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాల్ని అర్హత ఉన్న ప్రతి మహిళకు అందిస్తామన్నారు. జగన్ మాదిరిగా నిబంధనల పేరుతో కోతలు లేకుండా సగర్వంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. మహాశక్తి పథకాలపై మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మహిళలకు చంద్రబాబు ప్రకటించిన వరాలు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయబోతున్నాయని వెల్లడించారు. మహాశక్తిలో ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం పథకాల కింద నగదు జమ, దీపం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అతివలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని తెలిపారు. మహాశక్తి ద్వారా మహిళల కోసం ప్రకటించిన పథకాల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మద్యపాన నిషేధం, అమ్మఒడి తదితర పథకాల అమలుపై ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీల్ని నెరవేర్చలేదన్నారు. జగన్ బటన్లను నొక్కడమే కానీ ప్రజల ఖాతాల్లో డబ్బులు పడటం లేదని విమర్శించారు. అమ్మఒడి డబ్బు చాలావరకు నేటికీ తల్లుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. జగన్ పాలనలో ఎక్కడ చూసినా అరాచకాలు, హత్యాచారాలేనని ధ్వజమెత్తారు. మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే చంద్రబాబు మహాశక్తి ప్రకటించారన్నారు. టీడీపీ మహాశక్తి పథకాల్ని చూసి సీఎం జగన్‌కి వణుకు మొదలైందని తెలిపారు

### వినూత్నంగా కోలాటాలతో అంగన్వాడీల సమ్మె



**కోట మేజర్ న్యూస్** కోట మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగనవాడి లు వినూత్నంగా కోలాటాలతో తలపెట్టిన సమ్మె శనివారానికి 20వ రోజుకు చేరిందని తిరుపతి జిల్లా అంగనవాడి అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మలీల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ గత 20 రోజులుగా అంగనవాడి వర్కర్లు, సహాయకులు న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా మొర ఆలకించడం లేదని మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి అసోసియేషన్ అధ్యక్షరాలు పద్మలీల, విజయమ్మ ,సరోజనమ్మ కోట ,వాకాడు, చిట్టమూరు మండలాల వర్కర్లు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కోటలో బీసీ హాస్టల్ తనిఖీ



**కోట మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాలను జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి భాస్కర్ రెడ్డి శనివారం తనిఖీలు నిర్వహించారు. వసతి గృహంలోని పరిసరాలను ,పిల్లలకు ఇస్తున్న మెనూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహం లోనీ పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు భోజన ఏర్పాట్లు ఎలా ఉన్నాయి అని స్వయంగా పిల్లలకు పలు ప్రశ్నలు వేసి వారి నుండి సమాధానాలు రాబట్టారు. పిల్లల సంరక్షణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సంక్షేమ అధికారి బి భాస్కర్ రెడ్డి, వార్డెన్ ,సిబ్బంది ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ -2 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండల ఎంపీడీవో వెంకట సుబ్బారావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ -2 కార్యక్రమాలకు సంబంధించి వైద్య అధికారులతో ఏఎన్ఎంలు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఈ యొక్క జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కోవూరు పల్లి వైద్యాధికారి జీహారిక మాట్లాడుతూ ప్రత్యేక డాక్టర్లు కూడా ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటున్నారని కాబట్టి ప్రజలందరూ ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వారంలో ఒకరోజు అనగా మంగళవారం కేటాయించిన సచివాలయ పరిధిలో జరుగుతుందని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి వ్యాసరచన పోటీల్లో అరవపాలెం విద్యార్థికి అవార్డు.

**పలువురు అభినందనలు, శుభాకాంక్షలు.**




**చిట్టమూరు మేజర్ న్యూస్**ఇంటర్మీడియట్ బోర్డు మరియు కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చిట్టమూరు మండలం అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి జూనియర్ కళాశాలకు చెందిన జి వెంకటరమణమ్మ బహుమతిని కైవసం చేసుకుంది.సీనియర్ ఇంటర్ బైపీసీ చదువుతున్న వెంకటరమణమ్మ వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి గూడూరు డివిజన్ స్థాయిలో తృతీయ బహుమతి అందుకున్నారు.వ్యాసరచన పోటీలను తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఈనెల 27న బుధవారం నిర్వహించగా ప్రతిభ కనబరిచిన వెంకటరమణమ్మకు శనివారం ఎస్వీయూనివర్సిటీ ఆడిటోరియంలో అవార్డుల ప్రధానం కార్యక్రమంలో మెమెంటో, ప్రశంసా పత్రాన్ని పంపిణీ చేశారు.వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్న వెంకటరమణమ్మను స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి,ఉపాధ్యాయులు, పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు పాఠ్యాంశాలతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు వెంకటరమణమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# అంతా రామమయం.. శ్రీరాముని అక్షింతలతో పట్టణంలో శోభా యాత్ర



**మండలంలోని ప్రతి గ్రామానికి**

**శ్రీరాముని అక్షింతలు పంపిణీ**

**పొదలకూరు మేజర్ న్యూస్..** అయోధ్య రామమందిరం నుండి తెచ్చిన శ్రీరాముని అక్షింతలు పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలతో శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శోభాయాత్ర శనివారం ప్రారంభమైంది. గేట్ సెంటర్ మీదుగా రామ మందిరం వద్ద ఉంచి హారతులు ఇచ్చి అనంతరం శివాలయం వద్దకు అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామానికి ఆయా గ్రామాల నుంచి వచ్చిన విశ్వహిందూ పరిషత్ సభ్యులతో వాటిని ఆయా గ్రామాల్లో పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఆర్.ఎస్.ఎస్ విభాగ్ ప్రచారక్ మాట్లాడుతూ అయోధ్య శ్రీరాముడు దివ్య మందిరం జనవరి 22వ తేదీన ప్రాణ ప్రతిష్ట సమయానికి యావత్ భారత్ దేశంలో 25 కోట్ల కుటుంబాలకు చేరేలా అక్షింతలను పంపిణీ జరుగుతోందన్నారు. జనవరి 22న ప్రతి ఇంటా కనీసం ఐదు దీపాలు వెలిగించాలని సూచించారు. తొలుత అక్షింతలను మేళ తాళాలతో భక్తులతో కలిసి ఊరేగింపుగా శివాలయం వద్దకు తీసుకొచ్చారు. ఈ అక్షింతలు ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి చేరేలా శ్రీరాముని ఆశీస్సులు ఉండే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచారక్ సురేష్, జనార్ధన్ రెడ్డి,అక్షింతల వితరణ కమిటీ సభ్యులు సుందరరాజా,ధనుంజయరావు, వేణుగోపాల్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,మోహన్ యాదవ్, పొట్టి.సుధాకర్, పిన్నెల.ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# నల్ల దుస్తులతో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన




**గూడూరు, మేజర్‌న్యూస్** మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె శనివారానికి ఐదవ రోజుకు చేరుకుంది. దీక్ష శిబిరం నుండి నల్ల దుస్తులతో కార్మికులు ప్రదర్శనగా పలు వినాదాలతో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ లు, టెక్నికల్ వేతనాలు ఇవ్వాలని చనిపోయిన కార్మికుల కుటుంబాలకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, కార్మికులపై వేధింపులు ఆపాలన్నారు. గూడూరు పట్టణం దద్దరిల్లేలా కార్మికులు నినాదాలతో ప్రదర్శన గాంధీ బొమ్మ నుండి మున్సిపల్ కార్యాలయము వద్ద ఉన్న శిబిరం వద్దకు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోపీనాద్, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, శ్రామిక మహిళా సంఘం కార్యదర్శి ఎం సంపూర్ణమ్మ, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్(పి.పి), మురళి, ప్రసాద్, రాఘవయ్య, కిషోర్ ,వెంకటరమణ, మునెమ్మ,సుబ్బమ్మ, పోలమ్మ, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ పాఠశాలలో రంగవల్లుల పోటీలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ పాఠశాల లో ముందస్తుగా సంక్రాంతి రంగవల్లుల పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కే దొరసామిరెడ్డిల ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను విద్యార్థినులకు నిర్వహించారు ఈ పోటీలలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠశాలలోని102 మంది బాలికలు పాల్గొన్నారు రంగవల్లులలో ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతి పదవ తరగతికి చెందిన బి వర్షిక రెండవ బహుమతి ఓ శ్రీజ మూడో బహుమతి తేజశ్రీ సాధించారు అలాగే ముస్లిం క్యాటగిరి నుంచి సుహానా ప్రత్యేక బహుమతిని కైవసం చేసుకోవడం జరిగింది రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థులందరికీ ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి ఎం భాస్కర్ కెనరా బ్యాంక్ మేనేజర్ శివకృష్ణ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎండి దస్తగిరి హసన్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా ప్రతి ఏడాది విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని యాజమాన్యాన్ని కొని ఆదారు చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# క్రమశిక్షతో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఎస్సై కుర్రా శ్రీకాంత్**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండల ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో క్రమశిక్షణతో జరుపుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెడుతూ,అనుమతి మేరకు మాత్రమే వేడుకలు చేసుకోవాలని ఎస్సై కె శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మాత్రమే సంబరాలు చేసుకునేందుకు 12గంటల వరకు మాత్రమే అనుమతి ఉందని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టమ్ వినియోగించేందుకు విధిగా సంబంధిత పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనాలు నడిపేవారిపైకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తామని తెలిపారు. రాత్రి 12 తర్వాత ఎవరూ కూడా రోడ్లపై కనబడరాదని ఆదేశించారు.

# అంగన్‌వాడీల ఉద్యమాలను అణచివేతచర్యలు దుర్మార్గం





-19వరోజుకుచేరుకొని కొనసాగుతున్న సమ్మె

-అక్రమఅరెస్ట్‌లకు నిరసన

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** న్యాయమైన తమ కోర్కెల సాధనకోసం చేస్తున్న శాంతియుత ఉద్యమాలను అణచివేసే చర్యలు దుర్మార్గమని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని సిపిఎం, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో డిమాండ్‌చేసి ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం ఈనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు శనివారానికి 19వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. కాగా నెల్లూరులో ఉద్యమం చేస్తున్న సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమంటూ అందుకు నిరసనగా ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిఐటియు డివిజన్ కార్యదర్శి జి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, జిల్లా కౌలురైతులసంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మిపతి తదితరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని ఈనెల12వతేదీ నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పట్టించుకోలేదని, సుప్రీమ్‌కోర్టు తీర్పుప్రకారం గ్రాట్యుటి అమలు చేయడం లేదని, పూర్తిసమయం కేటాయించి విధులు నిర్వహిస్తున్నా అంగన్‌వాడీలు కనీసవేతనాలకు నోచుకోవడం లేదని, ఎన్నిదపాలు ఆందోళనలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదని, దాంతో అనివార్యమై నిరవధిక సమ్మెకు దిగాల్సివచ్చిందని వారు తెలిపారు. ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అంగన్‌వాడీల డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం శోచనీయం 5వరోజుకు చేరిన నిరవధికసమ్మె





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం శోచనీయమని సిఐటియు, ఆసంఘ అనుబంధ మున్సిపల్ కార్మిక,ఉద్యోగసంఘం నాయకులు విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక మరిచారని, ఏమాత్రం అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిస్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా మంగళవారం వారు విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మె చేస్తూ ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారి సమ్మె శనివారానిక 5వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఎం, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని వారు విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మిలకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని నాగేంద్ర పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతులకుటుంబాలకు "కంచి" ఆర్థికసాయం

-నాలుగు కుటుంబాలకు 40వేలు పంపిణీ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 8నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తుండగా శనివారం నలుగురు మృతుల కుటుంబాలకు,10వేల రూపాయల వంతున 40వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకు పరమేశ్వరరెడ్డి ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు శనివారం ఆత్మకూరులోని 2వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన షేక్ సాజిద్ కుటుంబాన్ని, 14వవార్డుపరిధిలో మృతిచెందిన కొమలర హరికృష్ణ కుటుంబాన్ని, 21వవార్డు పరిధిలో మృతిచెందిన అద్దూరు లక్ష్మమ్మ కుటుంబాన్ని, 10వవార్డుపరిధిలో మృతిచెందిన కాకూరి సీతమ్మ కుటుంబాన్ని ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా కౌన్సిలర్లు దగ్గుమాటి శివకోటారెడ్డి, తుమ్మల త్రివేణిలు మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా,



మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లబిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, దాంతో పాటు మున్సిపల్ పరిధిలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి సహకారంతో కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, సీనియర్ బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, అయన్స్‌క్లబ్ కార్యదర్శి నున్నా సంతోష్‌కుమార్, మెప్మా ఆర్‌పిలు సుజాత, మమత, వెంకటసుబ్బమ్మ, ఆశాకార్యకర్త మహబూబ్‌జానీ, చల్లా కృష్ణారెడ్డి ,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో అయోధ్యశ్రీరాముని అక్షింతలకు ఘనస్వాగతం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు శనివారం ఆత్మకూరు మండలం మహిమలూరుకు చేరాయి. ఈ అక్షింతలతో వచ్చిన సమూహానికి పలువురు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. జనవరి22వతేదీన ఆయోధ్యలో ప్రతిష్టకానున్న హిందువుల చిరకాలకోరిక అయోధ్య శ్రీరామ మందిరంనుండి అక్షింతలు పూజలనంతరం దేశంలోని అన్ని ప్రాంతాలకు పంపుతుండగా ఈక్రమంలో కరటంపాడుకు కూడా చేరుకున్నాయి. గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి ఆంజనేయస్వామి విగ్రహం నుండి శ్రీరామాలయం వరకు రామకీర్తనలతో జైశ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు జరిపి అక్షింతలను రామాలయంకు చేర్చారు. ఈ అక్షింతలను పరిసర గ్రామాలవారు



వచ్చి తీసుకెళ్ళారు. జనవరి1నుండి15వతేదీ వరకు గ్రామాల్లోని ఇంటింటికి అక్షింతలను అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, అయోధ్యతీర్థట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంగం పోలీస్ స్టేషన్ తనిఖీ..

## డి.ఎస్.పి వీరారెడ్డి..



**సంగం.మేజర్ న్యూస్.** సంగం పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు డిఎస్పీ కోటారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరు గురించి ఎస్సై నాగార్జున రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని అన్నారు.నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు.నూతన సంవత్సర వేడుకల పేరుతో ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.నూతన సంవత్సర వేడుకల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ ఉన్నారు.

## పేద దళితులకు దుప్పట్ల పంపిణీ హర్షణీయం...

## ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీర్ మసూద్...



**మేజర్ న్యూస్ కలిగిరి** ప్రస్తుత సీజన్ లో గ్రామీణ ప్రాంతాలలోని పేద దళిత, గిరిజనుల కు దుప్పట్ల పంపిణీ అభినందనీయం అని కలిగిరి మండల గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్.మసూద్ పేర్కొన్నారు.శనివారం కలిగిరి మండలం దూబగుంటలో దళిత, గిరిజనులకు సహృదయ ఫౌండేషన్ సౌజన్యంతో కావలి శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో వంద మంది పేదలకు ఎ.ఇ. మసూద్ దుప్పట్లను పంపిణీ చేశారు.కేవలం పట్టణ ప్రాంతాలకే సేవా సంస్థలు పరిమితం అయిన పరిస్థితి లో సహృదయ, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ లు ఇలా సేవలు చేయడం విశేషమని కొనియాడారు.స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య దూబగుంటలోని పేదల పరిస్థితి ని తెలిపిన క్రమంలో సహృదయ ఫౌండేషన్ తాడివాక బిందు సౌజన్యంతో వందమంది కి దుప్పట్లు పంపిణీ చేసినట్లు శ్రీ సాయి ఛారిటబుల్ మాధవి తెలిపారు. విదేశాల్లో ఉన్న బిందు సహకారం తో ఇలాంటి సేవలు నిత్యం అందిస్తున్నట్లు మాధవి హర్షం వ్యక్తం చేశారు. దుప్పట్ల పంపిణీ లో పాల్గొన్న ఉపాధ్యాయులు లక్ష్మయ్య సహృదయ, శ్రీ సాయి ట్రస్ట్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ పి ధనమ్మ, కమల్ కుమార్,పద్మ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రి సర్వే ద్వారా భూములపై శాశ్వత హక్కులు.




### - కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.

**కోవూరు మేజర్ న్యూస్.** జగనన్న భూ రక్ష భూహక్కు పథకం ద్వారా చేపట్టిన సర్వే ద్వారా రైతులకు వారు సాగుచేసుకుంటున్న భూములపై శాశ్వత హక్కును కల్పించడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో దాదాపు 250 మందికి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 250 మంది రైతులు గత 60 సంవత్సరాలుగా భూములు కలిగి ఉండి కూడా వాటిపై సరైన శాశ్వత పత్రాలు లేని కారణంగా బ్యాంకుల ద్వారా రుణాలు పొందలేకపోయారని అలాగే ప్రభుత్వం నుంచి రైతులకందే సంక్షేమ పథకాలు కూడా పొందలేకపోయినా ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని ఆయన రైతుల బాధలను గుర్తి సర్వే చేపట్టి సాగులో ఉన్న రైతులకు శాశ్వత పట్టాలను అందజేయడం జరిగిందన్నారు ఈ పట్టాల ద్వారా బ్యాంకులలో రుణాలు పొందడంతోపాటు ప్రభుత్వం చేశారు. అసైన్మెంట్ భూములు చుక్కల భూములు నిషేధిత భూముల పై కూడా రైతులకు శాశ్వత హక్కులు కల్పించాలని ఉద్దేశంతో 22 ఏ చట్టాన్ని సవరించి రైతులకు మేలు చేశారని తెలిపారు. ఎవరు ఏమి అడగకుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాదాపు 3 లక్షల కోట్లతో 33 పథకాలను ప్రజలకు అందించాడని గుర్తు చేశారు. అలాగే దామరమడుగు పాటూరు మధ్యలో ఉన్న కలుజు వద్ద వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడకుండా దాదాపు రెండు కోట్ల 45 లక్షలతో బాక్స్ టైప్ బ్రిడ్జిని నిర్మించేందుకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు ఇందుకోసం కలెక్టర్ గారిని కలిసి నిధులు మంజూరు కోసం ప్రయత్నం చేశామని గుర్తు చేశారు దీనితోపాటు ఎంపీ విజయసాయి రెడ్డి గారి ఏడు లక్షల రూపాయల నిధులతో ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప ఏ బి చైర్మన్ దోద్దం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జడ్పిటిసి కవరగిరి శ్రీలత, సర్పంచ్ నలుబోలు శ్రీవాణి కోవూరు బుచ్చిరెడ్డిపాలెం మండల వైసీపీ కన్వీనర్లు నలుబోలు సుబ్బారెడ్డి చెర్లో సతీష్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతులు తప్పనిసరి....

### 31న రాత్రి 10 గంటల వరకే దుకాణాలు..

### డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలుకే...

### సిఐ రవి నాయక్..

### స్ ఐ. నాగార్జున రెడ్డి..

**సంగం , మేజర్ న్యూస్.** పోలీసుల అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా న్యూఇయర్ వేడుకలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రవి నాయక్,ఎస్ఐ. నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇళ్ల వద్దే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించడం గాని, పోలీసుల అనుమతి లేకుండా ఏదైనా కార్యక్రమాలు చేపడితే తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ నెల 31వ తేదీ రాత్రి 10 గంటలకే దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, వింత శబ్దాలతో కూడిన బైక్ రేసింగ్లకు పాల్పడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు



తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాలలో డిజె సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయడం బాణాసంచ పేల్చడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. మహిళలపై ఏలాంటి వేధింపులకు పాల్పడవద్దని హెచ్చరించారు. మద్యం దుకాణాలు నిర్దేశిత సమయంలోనే మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పక్కాగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడిపేవారు పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలను అందరు సంతోషంగా జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఇంట్లోనే కుటుంబ సభ్యులతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని వారు సూచించారు.

# దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో శుక్రవారం దళితులపై దాడి చేసిన మన్నేటి వెంకటరెడ్డి బాబు లక్ష్మీనారాయణ లను వెంటనే అరెస్టు చేయాలని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు అధికార పార్టీ దళితులపై ప్రతిపక్ష పార్టీ నాయకులు దాడి చేయడం హేమమన్నారు పోలీసులు వారిని అరెస్టు చేయకపోవడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు . సిఐ గిరిబాబు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డిలతో చర్చించి వెంటనే అరెస్టు చేయాలని సూచించారు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి అభివృద్ధి మేకపాటి సోదరులతోనే సాధ్యమన్నారు గ్రామాలలో ఉన్న సమస్యలను త్వరితగతన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఘాట్ రోడ్ పనులను సంక్రాంతి కల్లా పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు గానుపెంట ఓబుల్ రెడ్డి , తిరుపతి నాయుడు, దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి అలీ అహ్మద్ శ్రీనివాసులు రెడ్డి కిల్లి సలీం జడ్పీ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సేన్ గొల్లపల్లి తిరుపతి మూలే సుబ్బారెడ్డి ఆకుల రెడ్డి కల్లూరు వెంకటేశ్వర రెడ్డి తిరుపతి రెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతలోపం

## -మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

ఉదయగిరి మేజర్ న్యూస్.వైసీపీ ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న ఇళ్ళు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఈ నివాసాల్లో పేదలు ఏలా నివాసం ఉండాలని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయగిరి, కొండాయపాళెం పంచాయతీలకు చెందిన సుమారు 800 మంది లబ్దిదార లకు మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇళ్ల నాణ్యతను టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ మేము ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నామంటూ సీఎం జగన్ నుంచి కిందిస్థాయి నేతల వరకు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. అదికారులు, ప్రజాప్రతినిధులు మామూళ్ల మత్తులో జోగుతూ కాంట్రాక్టర్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలిచ్చినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పూడిక ఇసుకతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం, ఇసుకలో సిమెంట్ అరకొరగా వాడటం దారుణమన్నారు. కనీసం కట్టిన బేస్మట్టాలకు నీటితో క్యూరింగ్ చేసిన దాఖలాల్లేవన్నారు. తాను కాంట్రాక్టర్ అని, ఇం త దుర్మార్గమైన కట్టడాలు నా జీవితంలో చూడలేదన్నారు. ఇక్కడ పేదల ఇళ్ల నిర్మాణాలకు అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని అధికారులకు సూచించినా మాపై దాడులు చేయడం విడ్డూరంగా ఉండన్నారు. నియోజకవర్గంలో తమ వర్గీయులకు సంబంధించిన ఓట్లను కొంతమంది



అధికారులు ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని, అలాంటి చర్యలకు స్వస్తి పలకాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, అక్రమాలపై హౌసింగ్ ఎండీ, విజిలెన్స్, జిల్లా కలెక్టర్కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్లు బయ్యన్న ముదు. నాయకులు రియాజ్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహా, సందానీ, సజిల్ అబ్బయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి నుండి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీ చేసేది నేనే:నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి మేజర్ న్యూస్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికల బరిలో తాను నిలవానున్నట్లు వైయస్సార్సీపి తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. వెంకటగిరి లోని హనుమాన్ నగర్ లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఏడాది క్రితం వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం జరిగిందన్నారు. అప్పటినుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయంతో ముందుకు తీసుకెళు తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయం తీసుకుందని త్వరలో అధికార పూరకంగా విడుదల కానున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నేతన్న నేస్తం నిధులు విడుదల సమయంలో వెంకటగిరి కి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభ విజయవంతం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న బస్సు యాత్ర వచ్చే సంవత్సరం జనవరి 5వ తేదీన వెంకటగిరి నియోజకవర్గం నుండి ప్రారంభమై దక్కిలి రాపూరు మండలాల మీదుగా యాత్ర కొనసాగి రాపూర్ లో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషిచేసి సీఎం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి నాయకులు అందరిని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని ఈ మేరకు నేదురుమల్లి ఇంటి గేట్లు ఎప్పుడు ఆహ్వానం పలుకుతాయని తెలిపారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఎవరైనా ఎప్పుడైనా తనను కలుసుకోవచ్చునని పిలుపునిచ్చారు.

# శ్రీవారిని దర్శించుకున్న కిలివేటి కామిరెడ్డి

పెళ్లకూరు మేజర్ న్యూస్ :కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రజలకు వైసీపీ నాయకులకు కార్యకర్తలకు



నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి,పురోహితులు ప్రశాంత్ శర్మ ఉన్నారు.

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో కొడవలూరు దామోదర్ రెడ్డి

వాకాడు , మేజర్ న్యూస్ మట్టిలో మాణిక్యంలాగా అన్ని రంగాలలో తో పాటు గ్రామీణ యువత ప్రతి ఒక్కరూ క్రీడా రంగాలలో రాణించాలని వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి తెలిపారు. వాకాడు మండలంలోని వాలమేడు గ్రామంలో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో కెల్లా భారతదేశం అన్ని రంగాలలో ముందుందని, కేడారంగంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు , ప్రతి ఒక్కరూ గోల్డ్ మెడల్ సాధించిన అవసరం ఇంకా ఉందన్నారు. చంద్రయాన్ గొప్పతనం, సాఫ్ట్వేర్ల గొప్పతనం, ఇంకా అనేక రంగాలలో ప్రపంచంలో కెల్లా మనం ముందున్నామని, కేవలం క్రీడారంగంలోనే వెనకబడి ఉన్నామని ఆ క్రమంలోనే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిన తర్వాత గ్రామం నుండి మొదలై జాతీయస్థాయిలో ఆడెంతవరకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మట్టిలో మాణిక్యం లాగా ప్రతిభను వెలికి తీసెందుకే జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకుని భారతదేశంలో గర్వపడేలా ఆంధ్ర రాష్ట్రం క్రీడాకారులు ప్రతిభ ద్వారా క్రీడాకారుల అనేక రంగాలలో ఒలింపిక్స్ లో గోల్డ్ మెడలెస్ ను అందరూ సాధించాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం దామోదర్ రెడ్డి టాస్ వేసి క్రీడాకారులు ఆటలను మొదలుపెట్టారు, అంతకుముందు క్రీడాకారుల ఆట కు ముందు దామోదర్ రెడ్డి బ్యాటింగ్, ఎంపీడీవో గోపీనాథ్ బౌలింగ్ తో క్రికెట్ మ్యాచ్ ను ఆడారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాసిం, ప్రధాన ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, సర్పంచి పుల్లమ్మ, శంకరమ్మ, ఉప సర్పంచ్లు కిరణ్ కుమార్, కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలించిన జేసి.



కోవూరు మేజర్ న్యూస్.సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కోవూరులోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో మూడు నెలల్లో ఎన్నికల ప్రక్రియ మొదలుకానున్న కారణంగా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు కేంద్రాలను పరిశీలించామన్నారు ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు మౌలిక వసలతోపాటు పోలింగ్ కేంద్రాల నెంబర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాలని కోరమని వెల్లడించారు. ఈయన వెంట తహసిల్దార్ పద్మజ తదితరులు ఉన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



ఉదయగిరి మేజర్ న్యూస్.ఉదయగిరి మండలం శకునాలపల్లి, పుల్లయ్య పల్లి పంచాయతీల పరిధిలో ముఖ్యమంత్రి వై. యస్ జగన్ మోహన్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగం లో సచివాలయం లెవల్ లో క్రికెట్ ఆటలో బోడబండ, ఎస్. సీ కాలనీ టీమ్ కీ మొదటి బహుమతి, షీల్డ్ మరియు మెడల్స్ అందజేస్తున్న శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, %జీజూ% కన్వీనర్, పుల్లయ్య పల్లి సర్పంచ్ కల్లూరి కృష్ణా రెడ్డి . ఈ కార్యక్రమం లో వార్డ్ నెంబర్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి.



ఉదయగిరి మేజర్ న్యూస్.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఆధ్యాపకులు కృషి చేయాలని ఆర్వ శ్రీనివాసులు, డీవీఈవో మధుబాబులు సూచిం చారు. ఫిబ్రవరి, మార్చిలో జరిగే ఇంటర్ ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్లు, వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 51 వేల మంది విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్నారన్నారు. కమీషనర్ సూచనల మేరకు అధ్యాపకులు వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనపర్చి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి జిల్లాలో పరీక్షా కేంద్రాలను పెంచుతామన్నారు. నూరు శాతం ఫలితాలు తప్పనిసరిగా సాదించాలన్నారు. అనంతరం కళాశాల రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అలాగే మేకపాటి వెంకురెడ్డి జూనియర్ కళాశాలలను సైతం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీ ఆదాల





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని పడారుపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయంకు సంబంధించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు ఎంపీ ఆదాల కార్యాలయంలో 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయంకు సంబంధించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ -2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివయ్య శ్రీహరి, ప్రతాప్, కార్తీక్ తదితరులతోపాటు రాష్ట్ర నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, బొడ్డు పెంచలయ్య తదితరులు ఉన్నారు.

# మళ్లీ వైసీపీ వస్తే..రాష్ట్రం అంధకారమే



**ప్రజలకి ఉపసమనం కావాలంటే...వైసీపీని తరిమికొట్టాలి**

**ఇప్పటికే రూ. 11 లక్షల కోట్లు అప్పు చేసేశారు**

**మాకొద్దు జగన్ పాలన అంటున్నారు ప్రజలు**

**మాజీ మంత్రి పొంగూరు నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి**

**45వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, జనం కోసం జనసేన**

**ఘన స్వాగతం పలికిన టీడీపీ - జనసేన నాయకులు**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే... ఆంధ్ర రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతుందని... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. నెల్లూరు నగరం 45వ డివిజన్ విజయహాల్ గేటు సెంటర్ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, జనసేన కోసం జనసేన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ..జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగరాధ్యక్షులు సుజయ్‌బాబు, టీడీపీ నాయకులతో కలిసి మాజీ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ముందుగా డివిజన్‌లోని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతీ షాపుకెళ్లి...టీడీపీ అధికారంలోకి వస్తే..అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ... వైసీపీ అరాచకాలు, వైఫల్యాలను ప్రజలకి తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రజలకి అరాచక పాలన నుంచి ఉపసమనం కావాలంటే... ఈ రాష్ట్రం నుంచి వైసీపీని తరిమి కొట్టాలన్నారు. ఇప్పటికే రూ. 11 లక్షల కోట్లను అప్పు చేసి...ఆ భారాన్ని ప్రజల మోపిందని మండిపడ్డారు. ఇదే కొనసాగితే...మన రాష్ట్రం మరో శ్రీలకంగా తయారవుతుందన్నారు. అలా కాకూడదన్న ఉద్దేశంతోనే... టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు ఒకే నిర్ణయానికి వచ్చారని తెలిపారు. మనం ప్రభుత్వం స్థాపించడం కాదని... వైసీపీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టి... ప్రజలకి ఈ అరాచక పాలన నుంచి విముక్తి చేయాలన్నదే వారి లక్ష్యమన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా మాట్లాడితే ఎక్కడ కేసులు పెడుతారోనని నిత్యం భయంతో ప్రజలు బతుకుతున్నారని చెప్పారు. ఈ రాష్ట్రంలో డెవలప్‌మెంట్ జీరో అని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడకెళ్లినా...వైసీపీని ఇంటికి పంపేందుకు మేము డిసైడ్ అయిపోయామని ప్రజలు అనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఖచ్చితంగా 2024లో జనసేన - టీడీపీ ప్రభుత్వం అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. జనం కోసం జనసేన, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ రోజు నారాయణతో కలిసి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ టీడీపీ, జనసేన కలయికని స్వాగతిస్తున్నారని చెప్పారు. జగన్ పాలన ఇక మాకొద్దని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజలందరూ ఆలోచించి...జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థులకి ఓట్లు వేసి గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుల షేక్ కరిముల్లా ,45వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ పుట్టా అజయ్..అధ్యక్షుడు తంబీ సుజన్,యూనిట్ ఇంచార్జ్ సురేంద్ర , మహేష్..జనసేన నాయకులునగర అధ్యక్షుడు సుజాయ్ బాబు, జిల్లా కార్యదర్శి అలియా..ఇంచార్జు అనుదీప్..అజయ్,పవన్ ,శ్రీను, నగర కార్యదర్శి కంతర్..

# నెల్లూరులో రూ.1.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన-నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 51వ డివిజన్ కపాడిపాళెం నందు రూ.1.90 కోట్లతో నిర్మిస్తున్న భూగర్భ డ్రెయినేజి పైప్ లైన్, సి.సి. రోడ్లకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ మరో ఒకటిన్నర నెలలో పనులు పూర్తి చేస్తామని, స్థానికంగా మరో రూ.60 లక్షలకు సంబంధించి పనులు వున్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కాయల సాహిత్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో అబద్దాలకోరు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.

### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తన పాదయాత్ర ద్వారా మ్యానిఫెస్టో ద్వారా ప్రసంగాల ద్వారా గత ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి 730 హామీలు ఇచ్చారని వాటిలో 15% హామీలను కూడా అమలుపరచకుండా 100% అమలుపరిచానని అబద్ధాలు చెప్పే అబద్దాలకోరు ముఖ్యమంత్రి మన జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా మాట తప్పి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయని హామీల వివరాలతో కరపత్రం విడుదల చేశారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన మన ముఖ్యమంత్రి సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను కూడా గాలికి వదిలేసారని దుయ్యబట్టారు. సూళ్లూరుపేట నియోజకవర్గ రైతులకు ప్రధానంగా తాగునీరు సాగునీరు అందించడంలో ఈ ప్రభుత్వం అవసరమైన నిధులను విడుదల చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. మేనకూరు శ్రీ సిటీ సజ్జల్లో కూడా స్థానికులకు 75% ఉద్యోగాలు కల్పించవలసిన ప్రభుత్వం స్థానికులకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం తో పాటు మాజీ జడ్పిటిసి శ్రీరాం ప్రసాద్, సూళ్లూరుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్, దొరవారిసత్రం మండల టిడిపి అధ్యక్షుడు వేమసాని శ్రీనివాస్ నాయుడు, పేట రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, తిరుపతి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు వేలూరు రమణయ్య, మోడెం బాబు, తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షులు సుజాతమ్మ మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేస్తున్న హెూంగార్డుకు వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.




**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** పదవీ విరమణ చేస్తున్న మహిళా హెూంగార్డుకు ఆత్మీయ ఘన వీడ్కోలు జిల్లా ఎస్పీ తెలిపారు. డబ్ల్యూ హెచ్ జి-206, బి. సత్యవతి సి.సి.యస్ నందు విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ చేశారు. వీరు 1985 న విధులలో చేరి, సుమారు 38 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయం అన్నారు.వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ (హెచ్. జి) చంద్రమోహన్, అర్ . ఐ రమణారెడ్డి పాల్గొన్నారు.